31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 31 అక్టోబర్ 2025 పేజీలు : 8

## వర్షాల వల్ల కలిగిన నష్టంపై సమీక్షించిన కలెక్టర్




**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 30 :** వర్షాల వల్ల కలిగిన పంట, ఆస్తి నష్టం, తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా ఉన్నతాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో వర్షాల కారణంగా 8 పశువులు మరణించాయని, వీటి యజమానులకు వెంటనే నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు.వర్షం కారణంగా పాక్షికంగా,పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లు ఏమైనా ఉంటే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వెంటనే పరిహారం అందజేయాలని అన్నారు. జిల్లాలో భారీ వర్షాల కారణంగా సుమారు 2036 మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసినట్లుగా సమాచారం ఉందని, రైతు వారీగా తడిసిన ధాన్యం వివరాలను సేకరించాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని 2లో








# ఇరుకు రోడ్లు ఇక్కట్లు తీరెదెన్నడు?

### 30 ఏండ్లుగా యమడేంజరుగా మారిన యావర్ రోడ్డు విస్తరణ హామీలకే పరిమితం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 :** జగిత్యాల పట్టణంలో అతి ప్రధానమైన, నిత్యం రాత్రి, పగలు అనే తేడా లేకుండా యమ డేంజరుగా మారిన యావర్ రోడ్డు 30 ఏండ్లుగా హామీలకే పరిమితమయ్యింది. ఎంతో మంది ఈ రోడ్డు లో జరిగిన ప్రమాదాల్లో చాలా మంది తీవ్ర గాయాలతో అంగ వికలాంగులయ్యారు. పలువురు మరణించారు. కాగా జగిత్యాల పట్టణంలో వివిధ ప్రజాసంఘాలు ఐక్యంగా ప్రజా పక్షసమితిగా ఏర్పడి గౌరవ అధ్యక్షుడుగా న్యాయవాది, సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,కన్వీనర్ గా న్యాయవాది సిరిపురం మహేందర్ నాయకత్వంలో అప్పట్లో యావర్ రోడ్డు విస్తరణ కోసం పలు ఉద్యమాలు చేశారు. ప్రతిపక్ష పార్టీలు సైతం ఆందోళన చేశాయి.కాగా గత బి.ఆర్.ఎస్. -2లో

## రక్తదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా రక్తదాన శిబిరం




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 :** రక్తదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ గురువారం ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ హాజర య్యారు.ఈ సందర్భంగా డీఎస్పీలు వెంకటరమణ,రఘు చందర్, వివిధ సర్కిళ్ల సిఐలు,ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది, యువత స్వచ్ఛంద రక్తదానం చేశారు సుమారు 200 యూనిట్ల బ్లడ్‌ను రెడ్ క్రాస్ సొసైటీ వారు సేకరించారు. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా,నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.పోలీసులు చేపడుతున్న ఈ కార్యక్రమాలకు యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి 2లో

### హుస్నాబాద్ నియోజకవర్గంలో మొంథా తుఫాన్‌కు

## దెబ్బతిన్న పంటలు, రోడ్లు, కల్వర్టులు

- వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన
- భారీ వరదల్లో గల్లంతు అయిన జంట గాలింపుకు రెస్క్యూ ఆపరేషన్ వేగవంతం
- రేపు హుస్నాబాద్ మీదుగా ముఖ్యమంత్రి ఏరియాలో సర్వే
- మంత్రి పొన్నం ప్రభాకర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 30 :** మొంథా తుఫాన్ హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రళయం సృష్టించింది..వేలాది ఎకరాల్లో పంట నష్టం చేసింది.భారీ వరదకు మార్కెట్ లలో ధాన్యం కొట్టుకుపోయింది. కిలోమీటర్ల మేర రోడ్డు ధ్వంసం అయింది.కల్వర్టులు పూర్తిగా కూలిపోయాయి.నియోజక వర్గంలో ఎక్కడ చూసినా రైతు కంట కన్నీరు కనిపిస్తుంది.ప్రతి చెరువు భీకరంగా అలుగులు పొంగుతున్నాయి. ఇక గ్రామానికి మరో గ్రామానికి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.మంత్రి పొన్నం ప్రభాకర్ హుటాహుటిన నియోజకవర్గంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. అక్కన్నపేట మండలం మోత్కులపల్లె వాగు దాటుతుండగా బైక్ పై వెళ్తున్న ఇద్దరు భార్యాభర్తలు ప్రణయ్, కల్పన లు గల్లంతైన 2లో

## రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,అక్టోబర్ 30 :** మొంథా తుఫాన్‌లో భాగంగా మండలంలోని వెంపేట్ గ్రామంలో రాత్రి కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న పంట పొలాలను గురువారం సంబంధిత అధికారులతో కలిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి పరిశీలించారు.ఈ మేరకు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంట చేతికి వచ్చే సమయంలో వర్షం కారణంగా తీవ్రంగా నష్టపోతున్నారని అధికారులతో మాట్లాడి రైతులకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వనికి నివేదిక పంపాలని అధికారులను కోరారు,అనంతరం పరిస్థితులను వెంటనే కోరుట్ల నియోజక వర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లి నష్ట పరిహారం అందేలా చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ మమత,జీపీఓ రాజేష్,గ్రామ కార్యదర్శి అశోక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లి శేఖర్‌గౌడ్,అల్లూరి చిన్న రాజారెడ్డి, మామిడి మహేష్,ఎల్లాల రాజలింగం,తుమ్మల లింగారెడ్డి పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న మాజీ సింగల్ విండో చైర్మన్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 30 :** కమాన్‌పూర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆడెపు రమేష్ కూతురు వివాహానికి కమాన్ పూర్ సింగల్ విండో మాజీ చైర్మన్ భద్రపు మల్లేష్ హాజరయ్యారు.రమేష్ కూతురు ఆకాంక్ష తో రంజిత్ కుమార్ వివాహం స్థానిక లక్ష్మీ గార్డెన్లో జరగగా నూతన వధూవరులను మల్లేష్ తో పాటు మరికొందరు నాయకులు పాత్రికేయులు నూతన వధూవరుల ను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.పెళ్లిరోజు శుభాకాంక్షలు అని తెలియజేశారు. ఈ వేడుకల్లో పుల్లెల కిరణ్, ఆసం తిరుపతి,మల్లెత్తుల శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండ సాయి శంకర్ జబ్బార్‌ఖాన్ గాదెబాలు దండే కృష్ణ తోపాటు ఆకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

**మొదటి పేజీ తరువాయి...**పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పోలీస్ అదికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ ,రఘు చందర్, డాక్టర్ దీపిక, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు,సిఐ లు రామ్ నరసింహ రెడ్డి, రవి, కరుణాకర్, ఎస్ఐ లు,పోలీస్ సిబ్బంది, యువత, పాల్గొన్నారు.

## వర్షాల వల్ల కలిగిన నష్టంపై సమీక్షించిన కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి...**తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపించాలని సూచించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పూర్తిస్థాయిలో టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని, కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ తడవకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షం తగ్గుముఖం పట్టిన వెంటనే పత్తి కొనుగోలు తిరిగి ప్రారంభించాలని ఆదేశించారు.వర్షాల పట్ల రెవెన్యూ, పోలీస్, పంచాయతీ కార్యదర్శులు ప్రతిక్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో నీరు పారుతున్న కల్వర్టుపై నుండి వాహనాలు, మనుషులు వెళ్లకుండా చూడాలని తెలిపారు. చెరువులు, కుంటల నీటిమట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తం కావాలని తెలిపారు.నగరంలో నీరు నిలిచిన చోట దోమలు వృద్ధి చెందకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ నియోజకవర్గంలో మొంథా తుఫాన్‌కు దెబ్బతిన్న...

**మొదటి పేజీ తరువాయి...** ప్రాంతాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.గల్లంతు అయి 24 గంటలు దాటిన ఇంత వరకు దొరకక పోవడంతో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేసేలా చీఫ్ సెక్రెటరీ రామకృష్ణతో మాట్లాడారు.జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ నిరంతరం అక్కడే ఉండి సెర్చ్ ఆపరేషన్ ముమ్మరం చేయాలని ఆదేశించారు.ఫైర్ ఫైటర్స్,గజ ఈతగాళ్ల తో గాలించిన ప్రయోజనం లేకపోవడం తో ఈరాత్రి ఎస్డిఆరెఫ్ బృందాలు ఘటన స్థలానికి చేరుకున్నా యనీ పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలతో రేపు ఉదయం నుండి సెర్చ్ ఆపరేషన్ ముమ్మరం చేసి గల్లంతు అయిన ఆచూకీ వేదికెల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు .గల్లంతు అయిన ప్రణయ్,కల్పనల కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంత మవుతుండటంతో మంత్రి పొన్నం ప్రభాకర్ వారిని ఓదార్చారు.ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. రైతులకు బాధితులకు తానున్నంటూ ధైర్యం కల్పించారు. బస్వాపూర్ పోరెడ్డిపల్లి లో వరద ఉధృతికి తెగిన రోడ్డు పరిశీలించారు. గత ఆరు దశాబ్దాలుగా ఇంతలా బీభత్సమైన వరద చూడలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. బస్వాపూర్ అక్కెనపల్లి మధ్య మోయ తుమ్మెద వాగును పరిశీలించారు. తెగిన రోడ్లను ,కూలిన బ్రిడ్జి లు , కల్వర్టులను పునః నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం భారీ వరదకు కొట్టుకుపోవడం తో ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. మహిళా రైతు వీరవ్వ కు చెందిన ధాన్యం పూర్తిగా వరదల్లో తుడుచుకుపెట్టుకుపోవడంతో కన్నీటి పర్యంతము అయ్యారు. మహిళా రైతు వీరవ్వ కు తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు అందించారు.ఇంకా మార్కెట్ లో ఉన్న తడిసిన ధాన్యాన్ని రైతులకు ఇబ్బందులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలంలో సీతారాంపూర్ చౌరస్తా వద్ద రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఇందుర్తి లో లెవెల్ బ్రిడ్జి మునిగిపోవడంతో త్వరలోనే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. సైదాపూర్ మండల కేంద్రంలో ధాన్యం పూర్తిగా తడిసిపోయింది దానిని కొనుగోలు చేయాలని ఆదేశించారు. భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి కల్వర్టు వద్ద అప్పని నాగేంద్రం వరద ఉధృతికి కొట్టుకుపోయి మృతి చెందిన ప్రాంతాన్ని పరిశీలించారు. లో వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించారు.గట్ల నర్సింగాపూర్ వద్ద తెగిన కల్వర్టు ను పరిశీలించారు.రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేని విపత్తు తుఫాన్ ప్రభావం వల్ల వచ్చిందని హుస్నాబాద్ లో జరిగిన నష్టం ఊహించని విధంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో విడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడి హుస్నాబాద్ విపత్తు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేపు హుస్నాబాద్, హనుమకొండ , వరంగల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏరియల్ సర్వే చేయనున్నారు. మరోవైపు దీనిని జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సహకరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. రాజకీయాలకు అతీతంగా ఈ విపత్తు ను ఎదుర్కొని రైతులకు ప్రజలకు అండగా ఉందామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# సిద్దిపేట కలెక్టర్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్

**-అక్కన్నపేటలో ఇద్దరు గల్లంతుపై ఆరా**
**-ఎస్డీఆర్ఎఫ్ టీంలను పంపి గాలింపు చర్యలు చేపట్టాలని కోరిన కేంద్ర మంత్రి**



చురకలు ప్రతినిధి కరీంనగర్

**అక్టోబర్ 30 :** మొన్న రాత్రి కురిసిన వర్షానికి హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలంలోని మల్లంపల్లి చెరువులో ఇద్దరు (భార్యభర్తలు) గల్లంతయ్యారనే సమాచారం తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేశారు. ఆ ఇద్దరి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇద్దరూ భార్యాభర్తలని వారి బైక్ లభ్యమైందే తప్ప ఆచూకీ తెలియలేదని కలెక్టర్ వివరించారు. వెంటనే ఎస్డీఆర్ఎఫ్ టీంలను రప్పించి గాలింపు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయంలో అవసరమైతే అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. స్థానిక బీజేపీ శ్రేణులు సైతం సహాయక చర్యల్లో పాల్గొనాలని, వర్ష బాధిత ప్రాంతాల్లో పర్యటించాలని పిలుపునిచ్చారు.

## ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 30 :** రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వ దించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారులి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, సీహెచ్ విజయ రమణ రావు,ఇతర ముఖ్య నాయకులతో కలిసి ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. గడిచిన రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, "రైజింగ్ తెలంగాణ" కోసం భవిష్యత్తు ప్రణాళికలను ప్రజలకు వివరించారు. ప్రతిపక్షాలు పనిగట్టుకొని కావాలని చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలే అజెండాగా పని చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి స్థానికంగా పాల్గొననున్న "కార్నర్ మీటింగ్" ఏర్పాట్లపై స్థానిక నాయకులతో కలిసి సమీక్షించారు. పార్టీ గెలుపు కోసం అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతి వ్యూహాలపై కేడర్ కు దిశా నిర్దేశం చేశారు.

## ఇరుకు రోడ్లు ఇక్కట్లు తీరేదెన్నడు..?

**మొదటి పేజీ తరువాయి..** ప్రభుత్వ హయాం లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చొరవతో ప్రభుత్వ స్థలాలు మాత్రమే మున్సిపల్ అధికారులు విస్తరణ చేసి వివిధ కారణాలతో కాలం వెళ్లబుచ్చారు. ప్రజల్లో పెరుగుతున్న ఆందోళనలకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పందించి, ఎట్టకేలకు రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారి కోసం నష్ట పరిహారం కోసం ప్రయత్నాలు చేసి టి.డి.ఆర్.ను తెచ్చారు. అయితే బాధితులు ఆ టి.డి.ఆర్.పై ఆసక్తి చూపలేదు. దీంతో 30 ఏళ్లుగా యావర్ రోడ్డు విస్తరణ సమస్యలు తీరకపోవడం, ఆ రోడ్డు విస్తరణ చేయకపోవడంతో రోడ్డు ప్రమాదాల బారిన ప్రజలు పడుతూనే ఉన్నారు. ఇరుకు రోడ్డుతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**488 ఆస్తులను గుర్తించిన మున్సిపల్ అధికారులు...**

యావర్ రోడ్డు విస్తరణ కోసం 5 సార్లు సర్వే చేసి చివరకు 488 ఆస్తులను మున్సిపల్ అది కారులు గుర్తించారు. యావర్ రోడ్డును 100 ఫీట్లకు విస్తరణ చేయాలననే ప్రతిపాదనలు ఏండ్ల తరబడి పెండింగులోనే ఉంటున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కేవలం ప్రభుత్వ స్థలాలను మాత్రమే విస్తరణ చేయించారు. నష్ట పరిహారం కోసం చేసినసర్వేలో 488 ఆస్తులను మున్సిపల్ అధికారులు గుర్తించారు. ఇందులో కుడి వైపు 255 బిల్డింగ్స్, ఎడమ వైపు 233 బిల్డింగ్స్ కూల్చాలని, దాదాపుగా రూ.75 కోట్లు నష్ట పరిహారం ఇవ్వాల్సి ఉంటుందని తేల్చారు.గత సర్కారులో నిధులు లేవంటూ టి.డి.ఆర్. తెర మీదకు తీసుకు వచ్చారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ టి.డి.ఆర్.సర్టిఫికెట్స్ తో ప్రస్తుత ఆస్తికి నాలుగు రేట్లు లబ్ధి కలుగుతుందని భాదితులకు నచ్చ జెప్పినా వారు ఆసక్తి చూపలేదు. స్థలాలు కోల్పోయిన వారికి 20 గజాల స్థలం కోల్పోయినచో వారికి 60 నుంచి 80 గజాల టి.డి.ఆర్.జారీ చేసేలా జీవో కూడా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తీసుకొచ్చారు. ఈ బాండ్ ను ఎవరికైనా అమ్ముకునే వెనులుబాటు కల్పించినా భాదితులు ఆసక్తి చూపలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గత 2024 జూన్ మాసంలో అప్పటి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రస్తుత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు జగిత్యాల పట్టణంలో మాస్టర్ ప్లాన్ అమలుతో పాటు యావర్ రోడ్డును 100 ఫీట్లకు విస్తరణ పనులు చేపట్టాలని,అందు కు అవసరమైన నిధులు మంజూరు నిమిత్తం ప్రస్తుత కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. మున్సిపల్ అధికారులు మాత్రం తాము యావర్ రోడ్డు విస్తరణ కోసం ప్రభుత్వానికి నివేదికను సమర్పించామని, ప్రభుత్వ ఆదేశాలు వచ్చిన వెంటనే విస్తరణ పనులు చేపడతామని చెబుతున్నారు.

# ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

**-ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల అక్టోబర్ 30 :** కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమ పథకాల సాధన కోసం నిరంతరం పోరాడే సంస్థ ఏఐటీయూసీ (ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) 106వ ఆవిర్భావ వేడుకలను కార్మిక వాడలలో ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు పిలుపునిచ్చారు గురువారం సి.ప్రభాకర్ భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన చెప్పారు ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించింది అప్పటి నుండి బ్రిటిష్ పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ ఈ సంస్థ కీలక పాత్ర పోషించింది లాలా లజపతిరాయ్ మొదటి అధ్యక్షుడిగా నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ ఎస్.ఎం.




జోషీ డాంగే ఇంద్రజిత్ గుప్తా ఏపీ వర్ధన్ గురుదాస్ దాస్ గుప్తా వంటి మహనీయులు ఈ సంస్థకు నాయకత్వం వహించారు అని గుర్తుచేశారు సుతారి రాములు మాట్లాడుతూ కార్మికుల ఎనిమిది గంటల పని దినం కనీస వేతనాలు పనిలో భద్రత వంటి అనేక చట్టాలను ఏఐటీయూసీ దీర్ఘకాల పోరాటాల ద్వారా సాధించింది ప్రమాద నష్టపరిహారం చట్టం (1923) కార్మిక సంఘాల చట్టం వేతనాల చెల్లింపు చట్టం (1936) పారిశ్రామిక వివాదాల చట్టం (1947) కనీస వేతనాల చట్టం (1948) ఈఎస్ఐ పిఎఫ్ ఫ్యాక్టరీ ప్రసూతి బోనస్ గ్రాడ్యుటి బాల కార్మిక నిషేధ చట్టాలు ఉపాధి హామీ పథకం వంటి 27కు పైగా చట్టాలు ఏఐటీయూసీ పోరాట ఫలితమే అని వివరించారు అలాగే ఏఐటీయూసీ ప్రభుత్వ రంగ సంస్థలు విమాన రైల్వే బ్యాంకు భీమా విద్యుత్ సింగరేణి, ఆర్టీసీ వంటి విభాగాలతో పాటు బీడీ హమాలీ అంగన్వాడీ ఆశ మున్సిపల్ గ్రామపంచాయతీ భవన నిర్మాణ రంగ కార్మికులలో బలోపేతమైందని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను దెబ్బతీసే విధంగా నాలుగు లేబర్ కోడులను అమలు చేయడం దురదృష్టకరమని వాటిని రద్దు చేయించేందుకు ఏఐటీయూసీ నిరంతర పోరాటం కొనసాగిస్తోందని తెలిపారు.దేశవ్యాప్తంగా జరిగే 106వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్మిక వాడలో అరుణ పతాకాలు ఎగరవేసి ఏఐటీయూసీ చరిత్రను ప్రజలకు తెలియజేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ముక్రం బీడీ కార్మిక సంఘాల నేతలు కొక్కుల శాంత అన్నం రాధా రామిల్ల రాంబాబు వెన్న మహేష్ మునుగోరి హనుమంతు ఇరుగురాల భూమేశ్వర్ మహ్మద్ ఉస్మాన్, చిన్నవేణి దశరథం సాయి ఈశ్వరి సంగం పద్మ మధురమ్మ కూన సరస్వతి శారద తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్ల సాధారణ సమావేశం



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో గురువారం అంగన్వాడీ కేంద్రంలో మండల అంగన్వాడీ టిచర్ల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సెక్టర్ సమావేశంలో అంగన్వాడీ సూపర్వైజర్ శోభరాణి పాల్గొని మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు ప్రతిరోజు కేంద్రానికి వచ్చి భోజనం చేయాలని మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ ఉదయం 9 గంటలకు కేంద్రానికి పంపించాలని, ప్రతి నెల పిల్లల బరువులు తీయించుకోవాలని, బాలామృతం తప్పనిసరి పిల్లలకు రోజుకు 100 గ్రాముల చొప్పున తినిపించాలని, అప్పుడే పిల్లల ఎదుగుదల బాగుంటుందని, పిల్లలకు చల్లటి వాతావరణంలో ఉంచుతూ బయట తిను బండారాలు ఏవి పెట్టరాదని, చల్లటి పానీయాలు ముఖ్యంగా కూల్ డ్రింక్స్ తాగించవద్దని వివరించారు. సిజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండలని సుచించారు.ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడీ టిచర్ లు తదితరులు పాల్గొన్నారు.

# పంటల వర్షార్పణం...

**-మెథా తుఫానుతో నేలకొరిగిన వరి,నీటిపాలైన మొక్కజోన్న**
**-వర్షానికి పంట ఉత్పత్తుల ను కాపాడుకునేందుకు అష్టకష్టాలు**
**-మక్కల ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులకు శాపం**
**-నేల కోరిగిన వరి పైరును పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (30) :** అరుగాల శ్రమించి పండించిన వరిపంట,మెక్కజోన్న, సోయాబీన్ పంటలు చెతి వచ్చి విక్రయాలు చేసె క్రమంలో ప్రకృతి కనెరచేయటం తో బంగాళఖాతంలో ఎర్పడ్డ మెథా తుపాను ప్రభావం తో గత ముదురోజుల నుండి వాతావరణం లో మార్పులతో గాలి,వాన భీవత్సం తో మెక్కజోన్న, వరి పంటలు నీటిలో కోటుకుపోతున్నాయి. దింతో అన్నదాతలు అవేదన చెందుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినప్పటికీ తూకం వేయడంలో జాప్యం జరుగుతున్నది. ఫలితంగా అమ్మకానికి సిద్ధం చేసుకున్న ధాన్యం, మక్కలు వర్షార్పణం కాకుండా కాపాడుకునేందుకు అన్నదాతలు అరిగోస పడుతున్నారు.కొద్ది రోజులుగా ఎప్పుడు వాన కురుస్తుందో.ఎప్పుడు



ఎండ వస్తుందో అర్థం కాని పరిస్థితి.మరో వైపు కొనుగోలు కేంద్రాల్లో మక్కల కొనుగోళ్ల ప్రక్రియ నత్తనడకన సాగు తున్నది.చెన్ని పట్టడం, 14 శాతం లోబడి తేమ ఉండాలి, ఎకరానికి 18.50 క్వింటాళ్లు మాత్రమే కొనుగోళ్లు వంటి కొర్రీలు పెట్టడంతో కొనుగోలు కేంద్రా లకు వచ్చిన మక్కలు సకాలంలో పాస్ కాలేక, తూకం వేయక కుప్పలు పేరుకు పోతున్నాయి. నిర్ణీత తేమ శాతం వచ్చిందని, తమ మక్కలు పాస్ అయినవి అనే సంతోషం ఎక్కువ సేపు నిలువడం లేదు. అంతలోనే వాన కురవడం.మళ్లీ తడిసి పోవడం, తేమ శాతం పెరిగిపోవడంతో కొద్ది రోజులుగా నిత్యకృ త్యంగా మారిందనే ఆవేదనను పలువురు రైతులు వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో కొర్రీలు లేకుండా ప్రారంభించిన నాటి నుంచి తూకం మొదలు పెడితే తమకు ఈ పరిస్థితి వచ్చేది కాదని, ఓ వైపు ప్రభుత్వ తీరు, మరో వైపు వాతావరణ పరిస్థితులు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే మక్క చేల కోతలు, కంకుల నూర్పిడి పూర్తయి అమ్మ కానికి సిద్ధంగా ఉండగా, వరి



సాగు చేసిన రైతుల పరిస్థితి మరో విధంగా తయా రైంది. ఇప్పుడిప్పుడే వరి పంట దిగుబడి అవుతున్నది. ముందుగా పంట దిగు బడి అయిన రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకునేందుకు సిద్ధపడు తుంటే కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రక్రియ ఇంకా మొదలు కాని పరిస్థితి. మరో వైపు వానల కారణంగా పంట పొలాల్లో దిగుబడి దశలో ఉన్న పంట నేల కొరుగుతుంది. మెక్కజోన్న కుప్పలు తడిసి ముద్దవుతున్నాయి.

నేల వాలిన వరి పంట పరిశీలించిన వ్యవసాయ శాఖ అదికారులు ...

మెథా తుఫాన్ కారణంగా బుధవారం ,గురువారం కురిసిన భారీ వర్షాలకు జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలో గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్, ఎర్రాపుర్,కేశాపుర్, కోజన్ కోత్తుర్ ,ఇబ్రహింపట్నం గ్రామాలలో నేల వాలిన వరి పంటలను ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్, ఎఈఓ లు క్షేతస్దాయిలో పరిశీలించారు. నేల వాలిన వరి పంట 990 ఎకరాలుగా ప్రాథమికంగా అంచనా వేసి జిల్లా వ్యవసాయ అధికారి కి నివేదించడం జరిగింది. అదేవిధంగా వర్షాల తర్వాత పొలంలో వచ్చి చేరిన వర్షపు నీరు వెంటనే బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని నేల వాలిన వరి కంకులని నీటిలో తడవకుండా కట్టలు గా కట్టి ధాన్యం నాణ్యత కాపాడుకోవచ్చు అని సూచించడం జరిగినది. తెగుళ్లు రాకుండా ఉండడానికి కార్బన్డిజం 200 గ్రామ్స్ ఎకరానికి లేదా ప్రోపికొనజోల్ 200 ఎం ఎల్ ఎకరానికి పిచికారీ చేసుకోవాల్సిందిగా రైతులకు సుచనలు చేశారు.మెక్కజోన్న పంట రైతులు తమ పంటరక్షణ కోసం నీరు నిలకుండ ఉండే స్దలం లో నిల్వలు చేసుకోవలని సుచించారు.

**భారివర్షాలతో రాకపోకలకు అంతరాయం..**

మండలం లో కురిసిన బారివర్షలతో వర్షకోండ– ఇబ్రహింపట్నం లోలెవల్ వంతెన పైనుంచి పారంటం తో రాకపోకలకు అంతరాయం కలిగి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. యామపుర్ – ఫకిర్ కోండాపుర్ గ్రామల మధ్యలో ఉన్న హైలెవల్ వంతెన పనులు మధ్యలో అగిపోవటం తో ప్రయాణికులకోసం తాత్కాలిక రోడ్డు ఎర్పాటు చేయగా భారివర్షం తో మరో మారు వరద ప్రవహం తో రహదారి కోట్టుకుపోయి రాకపోకలు నిలిచాయి. ఫకిర్ కోండాపుర్ గ్రామస్తులు మల్లపుర్ మండలం లోని నడికుట గ్రామం నుండి రాకపోకలు చేస్తు ఇక్కట్లు పడుతున్నారు.

# శ్రవణ నక్షత్రం సందర్భంగా 4వ గిరిప్రదక్షిణ



**చురకలు విలేకరి, కొడిమ్యాల, అక్టోబర్ 30 :** కొడిమ్యాల మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రవణ నక్షత్రం సందర్భంగా గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పుష్పాభిషేకం,గోపూజ, 4వ గిరి ప్రదక్షిణ నిర్వహించారు.పూజలు,భజన అనంతరం భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. ఈ పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.పూజా కార్యక్రమాల్లో నిర్మాణ కమిటీ సభ్యులు, దాతలు, భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేద బాలుడి వైద్యం కోసం విరాళాలు



**రామ కిష్టయ్య సంగన భట్ల**

గత కొన్ని నెలల నుండి బోన్ మ్యారో వ్యాధితో ఇబ్బందులు పడుతున్న నిరుపేద బాలుడు రుద్రాంన్ష్ కు వైద్య ఖర్చుల కోసం ఫేస్ బుక్ మిత్రులు రూ.1.61 లక్షలు విరాళాలు అందించారు.గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామానికి చెందిన అల్లాడి ప్రభాకర్, అనురాధ దంపతుల కుమారుడు రుద్రాంన్ష్ (3) అనే బాలుడు కొన్ని నెలల క్రితం నుండి బోన్ మ్యారో వ్యాధితో బాధపడు తున్నాడు. వైద్యానికి లక్షల్లో ఖర్చు చేయాల్సి ఉండగా తల్లిదండ్రులు నిరుపేదలు అవడంతో వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ధర్మపురి కి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి ఈ నెల 4 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి సాయం అందించాలని కోరాడు. ఫేస్బుక్ పోస్టుకు స్పందించిన ఎన్నారైలు,ఇతర దాతలు అనురాధ బ్యాంకు ఖాతాకు 1.61 లక్షలు పంపించారు. వాటిలో కొంత మొత్తాన్ని గురువారం జగిత్యాల సిఐ కరుణాకర్,ఎస్సై రవికిరణ్ తో పంపిణీ చేయించాడు. మిగతాది ఆమె బ్యాంకు ఖాతాలో నిల్వ ఉంచారు. ప్రభుత్వం సైతం స్పందించి బాలుడు వైద్యానికి సహాయం అందించాలని రమేష్ కోరాడు.

# శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుల ప్రత్యేక చర్యలు

### -ధర్మపురిలో నార్కోటిక్, జాగిలాలతో,బాంబ్ డిస్పోజల్ టీమ్ సమగ్ర తనిఖీలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 :** జిల్లాలో భద్రతా చర్యల ను మరింత బలోపేతం చేయడం కోసం,మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో గురు వారం ధర్మపురి పట్టణంలో డాగ్ స్క్వాడ్,బాంబ్ డిస్పోజల్ (బీడీ) టీమ్ సహకారంతో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో బస్టాండ్, పరిసర ప్రాంతాలను ఒక్కొక్కటిగా పరిశీలించారు. అనుమానాస్పద వస్తువులు,ప్యాకేజిలు,సంచులు లేదా భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. ధర్మపురి సిఐ రామ నరసింహ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ధర్మపురి పట్టణంలో తనిఖీలు నిర్వహించడంతో పాటు భద్రతా చర్యలు మరింత కట్టు దిట్టం చేయడం జరుగుతుంద న్నారు. పాన్ షాప్ లో గంజాయి పదార్థాలను గుర్తించే జగిలాలతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందని, గంజాయి, మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సహకారంతోనే భద్రతా చర్యలు సమర్థవంతంగా కొనసాగుతాయన్నారు. ఎవరైనా అనుమానాస్పద వస్తువులు, వాహనాలు లేదా వ్యక్తులు కన్పిస్తే వెంటనే పోలీస్ స్టేషన్కు లేదా 100 నంబర్‌కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ఉదయ్ కుమార్, రవీందర్, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ తో పాటు, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తడిసి ముద్దయిన ధాన్యం...



**చురకలు విలేకరి, ఎండపల్లి, అక్టోబర్ 30 :** ఎండపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోన్ని గ్రామాల్లో మొంథా తుఫాన్లో కురిసిన భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. చేతికి వచ్చిన పంట తడిసి ముద్దకావడంతో అన్నదాత దిగులు చెందుతున్నాడు. కొండాపూర్ గ్రామంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకవచ్చిన ధాన్యం పూర్తిగా తడిసి పోయింది. కొన్ని చోట్ల ధాన్యానికి మొలకలు వచ్చాయి. పత్తి పంటలు వర్షానికి తీవ్రంగా నష్టపోగా, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు.

# టిపిసిసి చీఫ్‌ను కలిసిన నాయకలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,అక్టోబర్ 30 :** మెట్‌పల్లి పట్టణంలోని విదీప్ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహానికి గురువారం టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ ఆడబిడ్డకు కళ్యాణ కానుక

### -నేరెళ్ళ వారి 74,75 వ పెళ్ళి కానుకల అందచేత



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని తిమ్మపుర్ గ్రామనికీ చెందిన గ్రామ సర్పంచ్ దంపతులు నేరెళ్ళ హైమలత - దేవేంధర్ దంపతులు తమ ఊరికీ చెందిన అడబిడ్డకు కళ్యణ సమయంలో తమ ఇంటినుండి తమవంతు లాచనాలు అందిచలనే నేపథ్యంలో గత ఐదుసవత్సరాలనుండీ చేస్తున్న కళ్యణకానుక లోబాగంగా గురువారం 74,75 అడబిడ్డలకు గ్రామ తాజా మాజీ సర్పంచ్ నెరెళ్ళ హేమలత - దేవేంధర్‌లు అందచేస్తున్న 74 వ కళ్యాణ కానుక చెప్యాల నాగయ్య - విజయ కుమార్తె వైష్ణవి- నరేందర్దంప తులకు,75వ కళ్యణ కానుక ధర్మారపు



రఘు -శ్యామల కుమార్తె సాహిత్య - మహేష్ ల వివాహనికీ రుపాయలు 5016/- చెక్కులను నుతన వదువరులకు అందచేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్,మాజీ సర్పంచ్ బోడ లింగారెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజేషుని (కంపెనీ)భూమయ్య, కట్పల్లి సుధాకర్ రెడ్డి,ఏనుగు శ్రీనివాస్, బోడ నవీన్,కుంట భాస్కర్,ఏనుగు రతీష్, భూక్యా లింబాద్రి,అవుసలా రమేష్, చిట్యాల రాజేందర్,రాజేశుని రవికుమార్ ,ధర్మారపు సుధాకర్, జెట్టి సుధాకర్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, మొండి ప్రవీణ్, చెప్యాల మోహన్, చెప్యాల నర్సయ్య, బిర్కుల సురేష్, తాంద్ర వెంకట్, చెప్యాల నరేష్, కొత్తూరు నర్సయ్య, గొనె నరేష్,రవి,చెప్యాల పురుస్తోత్తం, గంగన్న, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం




### -జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 :** పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంత మని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ వెంకట్ రావు,ఎ.ఎస్.ఐలు బాలాజీ,గజేంధర్, హెడ్ కానిస్టేబుల్ ప్రవీణ్‌లను గురు వారం శాలువా,పులమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పద న్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయ న్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన అధికారులను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్‌లో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 30 :** మొంథా తుఫాన్ ప్రభావంతో రాత్రి కురిసిన భారీ వర్షాల కు మండలంలోనీ ఆయా గ్రామాలలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదు కోవాలని బిజెపి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు భారీ వర్షం కారణంగా చేతికి వచ్చే వరి పంట నెలవారీ నీటిపాలై రైతులకు నిరాశ మిగిలిందన్నారు. అనేక గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొందని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పంట నష్టాన్ని అంచనావేసి ఎకరానికి 40,000 చొప్పున నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయడం లేదని కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి రైతు డిక్లరేషన్ హామీకి అనుగుణంగా సమగ్ర పంటల బీమా పథకాన్ని కూడా తీసుకురాలేదని ఇప్పటికైనా ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో తీసుకువచ్చి రైతులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏశాల ప్రశాంత్,కొట్టాల శ్రీనివాస్, మానాలా రాజేష్, చౌటుపల్లి నర్సారెడ్డి, కుంట రాజేందర్,మానాల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలను సద్వినియోగం చేసుకువాలి



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 30 :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని బండలింగాపూర్ విడిసి ఫంక్షన్ హాల్ లో సాయిలక్ష్మి నివాస హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా విశేషా స్పదన లభించింది. ఈ మేరకు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ తరపున సాయిలక్ష్మి శ్రీనివాస హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం మరియు రేకుర్తి హాస్పిటల్ సౌజన్యంతో కంటి శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఇందులో 250 మంది పాల్గొనగా 50మంది వారకి కంటి ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి హాస్పిటల్ కు సొంత ఖర్చులతో పంపించడం జరుగుతుందని దీనిని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ వేములవాడ చంద్రశేఖర్, డాక్టర్ దుర్గంపూడి అశోక్ రెడ్డి,ప్రభాకర్,గండి హనుమాన్ ఆలయ చైర్మన్ రామానుజన్ రెడ్డి,గంగ స్వామి,జంగిడి రాజేందర్,ఆల్ రౌండర్ గంగాధర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హుజురాబాద్ డివిజన్లో.. రైతుల కన్నీటి వ్యథ

**-విరుచుకుపడిన మెంథా -**
**-నీటిపాలైన పంటలు**
**-హుజురాబాద్ డివిజన్లో భారీగా పంటనష్టం**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

మెంథా తుపాను రైతుల పాలిట శాపమైంది. రైతుల పంటను మింగేసింది. భారీ తుపాను ధాటికి ఆరుగాలం శ్రమించి పండించిన పంట వరదపాలైంది. రైతులకు దుఃఖం మిగిల్చింది. రైతులు కన్నీరు మున్నీరవు తున్నారు.ఖరీఫ్ సీజనులో హుజురాబాద్ డివిజన్లో వెలది ఎకరాల్లో రైతులు వరి, పత్తి, ఇతర పంటలు సాగు చేసారు. బుధవారం ఉదయం నుండి గురువారం ఉదయం వరకు ఎడతెరిపిలేకుండా కురిసిన భారీ వర్షం రైతులను తీవ్రంగా నష్టపరిచింది. ఒకవైపు చేతికొచ్చిన పంట వరదపాలు కాగా.మరోవైపు కోతకు సిద్ధమైన పంట నేలరాలి పోయింది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంట నీటిపాలు కావడంతో రైతులు, రైతు కుటుంబాలు కన్నీటి పర్యంతం అవుతున్నాయి.కళ్ళముందే ప్రవాహంలో రోడ్లపై ఆరబోసిన వడ్లు ఊహించని ఉప్పెనకు,వరద ప్రవాహానికి కొట్టుకు పోతుంటే.. రైతులు రోదించారు. డివిజన్లో కోట్లాదిరూపాయల పంట నష్టం జరిగింది.

**పంట నష్టాన్ని ప్రభుత్వానికి నివేదించాం : ఎడిఏ సునీత**

హుజురాబాద్ డివిజన్లో జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వానికి నివేదించి నట్లు హుజురాబాద్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సునీత వెల్లడిం చారు.హుజురాబాద్ డివిజన్ పరిధిలో హుజురాబాద్,సైదాపూర్, ఇల్లందకుంట, జమ్మికుంట, వీణవంక మండలాలలో 57 గ్రామాలుండగా 1431 మంది రైతులు సాగుచేసిన 1149 ఎకరాల విస్తీర్ణంలో పత్తి పంటకు నష్టం జరిగింది.అలాగే 11050 మంది రైతులు 12332 ఎకరాల్లో సాగుచేసిన వరి పంటకు కూడా తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లింది.మొత్తం 12481 మంది రైతులకు సంబంధించిన 13481ఎకరాల్లో పంట నష్టం జరిగిం దని,నష్టం అంచనాను ప్రభుత్వానికి నివేదించామని ఎడిఏ సునీత తెలిపారు.

# బీసీ కార్పొరేషన్ను పునరుద్ధరించాలి

**-దొగ్గలి శ్రీధర్ ప్రధాన కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం**



**చురకలు విలేఖరి,కరీంనగర్, అక్టోబర్, 30 :** గత ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ను బీసీ సంక్షేమ శాఖలో విలీనం చేసి కార్పొరేషన్ లో పనిచేసే ఉద్యోగులను బీసీ సంక్షేమ శాఖ కూ కేటాయించినారు ఇప్పటికీ అన్ని జిల్లాలలో బీసీ సంక్షేమ శాఖకు కేటాయించిన కార్పొరేషన్ ఉద్యోగులు రిటైర్మెంట్ అయ్యారు వారి స్థానంలో అర్హత కలిగిన బీసీ సంక్షేమ శాఖ జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్లు ఇచ్చి వారిని బీసీ కార్పొరేషన్ విధులు అప్ప చెప్పాలని అదేవిధంగా దానికి సంబంధించిన పనులను కొరకు ప్రత్యేకమైన శిక్షణ ఇప్పించాలని బీసీ సంక్షేమ సంఘం పక్షాన కోరుతున్నాం కేవలం బీసీ కార్పొరేషన్ మాత్రమే బీసీ సంక్షేమ శాఖలో విలీనం చేశారు మిగతా కార్పొరేషన్లు యధావిధిగా పనిచేస్తున్నాయి జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు సంబంధించి బిసి కార్పొరేషన్ లేకపోవడం విచారకరం బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలను ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా కులాల వారిగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

అదేవిధంగా ఫెడరేషన్ల రిజిస్ట్రేషన్ వాటికి సంబంధించిన రుణాలు ఇవన్నీ కూడా బీసీ కార్పొరేషన్ ద్వారా అమలవుతాయి ఇలాంటి పనులన్నీ బీసీ సంక్షేమ శాఖ ఉద్యోగులు చేయడంలో ఇబ్బంది అవుతుంది.దాని కొరకు బీసీ సంక్షేమశాఖలో పనిచేస్తున్న అరత కలిగిన జూనియర్ అసిస్టెంట్లకు ఇతర ఉద్యోగులకు ప్రమోషన్ ఇచ్చి బీసీ కార్పొరేషన్ కేటాయించి ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చి బీసీ కార్పొరేషన్ పనులకు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం పక్షాన కోరుతున్నాం.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రత్యేకమైన బీసీ కార్పొరేష న్ను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.దీని కనుగుణంగా బీసీ కార్పొరేషన్కు బీసీ సంక్షేమ శాఖల ఉన్న సిబ్బందికి ప్రమోషన్లు ఇచ్చి కార్పొరేషన్ వర్క్లకు యధావిధిగా కొనసాగించే విధంగా ప్రభుత్వం చేయా లని బీసీసంఘాల పక్షాన కోరుతున్నాం.

# రైతులకు అండగా ఉంటాం

**-పంట నష్టాన్ని ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్త వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు విలేఖరి,కరీంనగర్ టౌన్, అక్టోబర్, 30 :** తుఫాను ప్రభావంతో వివిధ పంటలు దెబ్బ తినడంతో ఇబ్బందుల్లో ఉన్న రైతులకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ రూరల్ మండలం నగునూర్,వల్లంపహాడు,తీగలగుట్టపల్లి గ్రామాల్లో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న వరి పంటతో పాటు వివిధ పంటలను గురువారం వెలిచాల రాజేందర్ రావు పరిశీలించారు. తీగల గుట్టపల్లి లో ఐకెపి కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.పంట నష్టంతో ఇబ్బం దుల్లో ఉన్న రైతులను ఓదార్చారు. ధైర్యం కోల్పోవద్దనీ,మీకు అండగా కాం గ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని భరోసా కల్పించారు. ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని పేర్కొన్నారు.పంట నష్టం వివరాలను తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.వ్యవసాయ అధికారులు పక్కాగా నష్టం వివరాలు తనకు అందిం చాలని సూచించారు.నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం నుంచి సహాయం అందేలా కృషి చేస్తానని వ్యవసాయ శాఖ అధికారులు నష్ట పోయిన రైతుల వివరాలను పకడ్బందీ గా పక్కాగా నమోదు చేయాలని సూచించారు. రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ప్రభుత్వం నుంచి నష్ట పోయిన రైతులకు సత్వరమే పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

అదేవిధంగా తడిసిన వరి ధాన్యాన్ని ప్రతి గింజాను కొనుగోలు చేసేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ప్రత్యేకంగా మాట్లాడు తానని రాజేందర్ రావు పేర్కొన్నారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమి స్తుందని రైతులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. రైతులందరూ ఏలాంటి ఆందోళన చెందవలసిన అవ సరం లేదనీ రైతులకు కొండంత అండ గా ఉంటామని రాజేంద్రరావు భరోసా కల్పించారు. తీగల గుట్టపల్లి ఐకెపి కేంద్రంలో వర్షపు నీరు భారీగా చేరడం తో రాజేందర్ రావు తక్షణమే మున్సిపల్ సిబ్బందితో కాల్వ తీయించి నీటిని బయటకు వెళ్లేలా చర్యలు తీసుకు న్నారు.ధాన్యం తడవకుండా ఉండేలా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సత్యం కాంగ్రెస్ నాయకులు కొలగాని అనిల్ కుమార్, అనంతల రమేష్, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 14 ట్రాక్టర్ల వరి ధాన్యం వరద పాలు

**-ధర్మసాగర్ మండలం సోమదేవరపల్లి రైతు బలేరావు ఆదిత్య ఆవేదన**





**చురకలు ప్రతినిధి, హనుమకొండ అక్టోబర్ 30 :** హనుమకొండ జిల్లా ధర్మ సాగర్ మండలం సోమదేవర పల్లి గ్రామానికి చెందిన రైతు బలేరావు ఆదిత్యకు తీవ్ర నష్టం జరిగింది. అప్పులు తెచ్చి కష్టపడి సాగు చేసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టగా, బుధవారం ఉదయం నుండి కురుస్తున్న అకాల వర్షం కారణంగా 14 ట్రాక్టర్ల వరి ధాన్యం వరదలో కొట్టుకుపోయిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. కష్టపడి సాగు చేసి, పెట్టుబడులు పెట్టిన ధాన్యం నీటమునిగిపోవడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు.ఋణాలు తీసుకొని విత్తనాలు,ఎరువులు కొనుగోలు చేశాను అని ఇప్పుడు అంతా నీటిలో కలిసిపోయింది కుటుంబం ఎలా పోషించాలో అర్థం కావడం లేదు" అని ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు.ఘటనపై స్పందిస్తూ ప్రభుత్వం వెంటనే రైతులకు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం,రుణమాఫీ వంటి చర్యలు తీసుకోవాలని  రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చురకలు ప్రతినిధి ఎలల్లారెడ్డిపేట అక్టోబర్ 30 :** జూబ్లీహిల్స్ నియోజక వర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ను భారీమెజార్టీతో గెలవాలని కోరుతూ గురువారం ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు.ప్రతినిత్యం అభివృద్ధి పథంలో నిలవాలంటే నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతిగుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ను భారీ మెజారిటీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ నాయకులు ప్రజలను కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్య ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, గంభీరావుపేట మండల అధ్యక్షులు హమీద్,వీర్నపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూత శ్రీనివాస్గౌడ్, డైరెక్టర్ మేండే శ్రీనివాస్ యాదవ్ తాజా మాజీ సర్పంచ్ పడిగల రవీందర్ సోషల్ మీడియా ఇంచార్జ్ ఇలియాస్ బాబా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోను సన్మానించిన కారోబార్లు



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 30 :** కమాన్పూర్ మండల పరిషత్ అధికారిగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన సాదినేని ప్రియాంక ను గ్రామ పంచాయతీ గురువారం ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆమెకు పూల బోకే అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ల మండల శాఖ అధ్యక్షుడు బర్ల భూమయ్య ,మంగ సంతోష్, రాచకొండ భీమరాజు, భూష సాకే త్, దుర్గం రాజు, సాగర్ల నరేష్, అగ్గిమల్ల సతీష్, మేడగున శ్రీనివాస్, నల్లవెల్లి సత్యనారాయణ, ఓదేలు ,మారాల రమేష్, ఇరుగు గురాళ్ల శంకరయ్య, మందల విజయేందర్ రెడ్డి, తోపాటు సిబ్బంది పాల్గొని నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అన్ని దానాల కన్న రక్తదానం మిన్న

**-హుజురాబాద్ ఎసిపి మాధవి**
**-హుజురాబాద్లో పోలీసుల రక్తదాన శిబిరం**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, అక్టోబర్ 30 :** అన్నిదానాల కన్న రక్తదానం ఎంతో గొప్పదని,ఆపదలో ఉన్న అభాగ్యుల ప్రాణాలు రక్తం కాపాడుతుందని,రక్తదానానికి వెలకట్టలేమని హుజురాబాద్ ఎసిపి మాధవి అన్నారు.హుజురాబాద్ పట్టణంలోని హుజురాబాద్ క్లబ్లో గురువారం పోలీసు అమర వీరుల



సంస్మరణ వారోత్సవాలు పురస్కరించుకుని రక్తదాన శిబిరం జరిగింది. రక్తదాన శిబిరాన్ని ఎసిపి మాధవి ప్రారంభించారు.ఈ శిబిరంలో పలువురు పోలీసులు,సిబ్బంది,యువకులు రక్తదానం చేసారు.ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ.. ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరుగుతుంటాయని,ఎంతో మంది క్షతగాత్రులవుతారని,వారి ప్రాణాలు దాతల రక్తం నిలబెడుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంకులో రక్తం కొరత ఉందని, అక్కడికి ఎక్కువగా నిరుపేదలు వస్తారని,అందుకే ప్రభుత్వ ఆసుపత్రికి రక్తం అందించామని తెలిపారు. కరీంనగర్ సిపి గౌస్ ఆలం ఆదేశాల మేరకు రక్తదాన శిభిరం నిర్వహించామని వివరించారు.ఈ కార్యక్రమంలో పారిశ్రామిక వేత్త వర్దినేని రవీందర్ రావు, చందా గాంధీ, హుజురాబాద్ సిఐ కరుణాకర్,జమ్మికుంట సిఐ రామకృష్ణ,రురల్ సిఐ పులి వెంకట్, ఎస్ఐ యూనిస్ తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరి పీల్చుకున్న హుజురాబాద్

**-కదం తొక్కిన మున్సిపల్ సిబ్బంది**
**-తుపాను వరద నుండి తప్పిన ముప్పు**
**-తగ్గుముఖం పట్టిన వరద**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 30 :** హుజురాబాద్ పట్టణంలో మెంథా తుఫాను కారణంగా పోటెత్తిన వరద గురువారం తగ్గుముఖం పట్టింది.బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి పట్టణమంతా జలమయమైంది.బుడిగజంగాల కాలనీ, గాంధీనగర్,మామిండ్లవాడ,కాకతీయ కాలనీ,జమ్మికుంట రోడ్డు తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోయింది.కొన్నిచోట్ల ఇళ్లలోకి కూడా నీరు వచ్చింది.రోడ్లన్నీ




జలమయం అయ్యాయి.ప్రకృతి విలయతాండవం చేయడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.ఎటు చూసినా వరద కనిపించింది.ఒకవైపు వరద మరోవైపు వర్షం ఇంకోవైపు విద్యుత్ కోతతో పట్టణ ప్రజలు ఇబ్బంది పడ్డారు.సుమారు 30 సెంటీమీటర్లకు పైగా వర్షం పడింది.ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఒక దశలో ఏర్పడింది. వర్షం పడుతున్నంత సేపు ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడిపారు.

**సైనికులను మరిపించిన మునిసిపల్ సిబ్బంది**

ఎటు చూసినా వరద నీటితో నిండిన హుజురాబాద్ను కాపాడేందుకు మునిసిపల్ సిబ్బంది రంగంలోకి దిగారు.సైనికుల్లా పనిచేశారు.ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులు తమ వాహనాల్లో వీధి వీధినా తిరుగుతూ డ్రైనేజీల్లో చెత్తను తొలగించి నీటిని బయటికి పంపేందుకు కృషి చేశారు.ప్రొక్లైన్ ద్వారా,తమ పనిముట్లను పట్టుకుని వరద నీటిని బయటికి పంపించారు. ప్లాస్టిక్ తో,చెత్తతో బ్లాక్ అయిన డ్రైనేజీలను క్లియర్ చేశారు.కొన్నిచోట్ల తవ్వి వరద నీరు పోయేలా చేశారు. గురువారం తెల్లవారేసరికి వర్షం తగ్గుముఖం పట్టడంతో పాటు వరద నీరు తగ్గుముఖం పట్టింది.భారీ వర్షం లోను మునిసిపల్ సిబ్బంది తిరుగుతూ ప్రజలకు మేమున్నామంటూ ధైర్యం, భరోసా కల్పించారు. బుధవారం రాత్రంతా సిబ్బంది మెలకువతోనే వీధుల్లో తిరుగుతూ ఉన్నారు. చిలక వాగు వద్ద పోటెత్తిన వరదను సిబ్బంది కంట్రోల్ చేశారు. వరంగల్ రోడ్డులో నిలిచిన వరద నీటిని చిలకవాగులోకి వెళ్లేలా చేశారు. విద్యానగర్లోని శివారు కాలనీ రోడ్లలోనూ వరద ఏరులై పారింది.మునిసిపల్ కమిషనర్ కే సమ్మయ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించారు.సిబ్బందితో క్షేత్రస్థాయిలో పనిచేయించారు.అంకిత భావంతో భారీ వర్షం లోను సేవలందించిన మున్సిపల్ పారిశుద్ధ్య జవాన్లను, మునిసిపల్ సిబ్బందిని, కార్మికులను పలువురు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# నేడు ఉపాధ్యాయురాలు కొల్ల సరోజినీదేవి ఉద్యోగ విరమణ

**-42 ఏళ్ల సుదీర్ఘకాలం ఉపాధ్యాయినిగా పనిచేసిన సరోజినీదేవి**
**-పలువురి అభినందన**

**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, అక్టోబర్ 30 :** హుజురాబాద్ పట్టణానికి చెందిన,మండలంలోని కనుకులగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు కొల్ల సరోజినీదేవి నేడు (శుక్రవారం) ఉద్యోగ విరమణ చేయనున్నారు. విశ్రాంత ఉపాధ్యాయుడు శివాజీ సతీమణి అయిన సరోజినీదేవి 42ఏళ్ల సుదీర్ఘకాలం ఉపాధ్యాయినిగా పని చేసారు.1984 జనవరి ఐదున ఆమె ఉద్యోగంలో చేరారు.హుజురాబాద్లో విడిఓగా పనిచేసిన అందరికి సుపరిచితమైన కొల్లరాజిరెడ్డి,



అమృతమ్మల కుమార్తె అయిన సరోజినీదేవి హుజురాబాద్, జమ్మికుంటలలో విద్యాభ్యాసం చేసారు. తన ఉద్యోగకాలంలో నిబద్దతతో, అంకితభావంతో పనిచేసి ఎంతోమంది విద్యార్థులను తన బోధనతో ప్రోత్సహించి తీర్చిదిద్దారు. సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్గా ఇప్పటికి విద్యార్థులు ఆమె బోధనను గుర్తు చేస్తారు.తన 42 ఏళ్ల ఉద్యోగ కాలంలో ఆమె మొదట హుజురాబాద్ పట్టణంలోని గాంధీ నగర్ పిఎస్లో,యుపిఎస్ సిర్సపల్లిలో,కోరుట్ల మండలం ఐలాపూర్ లోని జెడ్పిహెచ్ఎస్ లో, జెడ్పిహెచ్ ఎస్ (బాలికలు) జమ్మికుంటలో, జమ్మికుంట మండలం చిన్నకోమటిపల్లి యుపిఎస్ లో పనిచేసారు.ప్రస్తుతం గత కొద్ది సంవత్సరాలుగా కనుకులగిద్ద జెడ్పిహెచ్ఎస్లో పనిచేస్తున్నారు. సరోజినీదేవి-శివాజీ దంపతుల కుమారుడు అభినయ్ - నీలిమ మైత్రి హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. కుమార్తె సకినాల అనూష ఇంజనీరింగ్ పూర్తి చేసారు. అల్లుడు సకినాల కపిల్ హనుమకొండ సిటీలో ఎండి రేడియాలజిస్ట్గా సేవలందిస్తున్నారు.కాగా సరోజినీదేవి అభినందన సభను నవంబర్ 2 ఆదివారంరోజు ఉదయం హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్లో జరగనుంది.ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది 42 ఏళ్ల సుదీర్ఘకాలం పనిచేసి నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న ఉపాధ్యాయిని కొల్ల సరోజినీదేవిని స్థానికులు సబ్బని రవీందర్, మేకల రాజిరెడ్డి,దొనకొండ సత్యనారాయణ రెడ్డి, మంచికట్ల వెంకట్రాజం, కెడిసిసి బ్యాంక్ రిటైర్డ్ జనరల్ మేనేజర్ ఎర్రం నారాయణ రెడ్డి,భీమగోని సురేష్, మంచికట్ల కొమురయ్య తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తే కఠిన చర్యలు తప్పవు

**-జెడ్పిసిఈఓ నరేందర్**



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 30 :** కమాన్పూర్ మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా పరిషత్ సీఈఓ నరేందర్ హెచ్చరించారు.గురువారం కమాన్పూర్ మండల పరిషత్ కార్యాలయం లో గ్రామ కార్యదర్శులచే సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారుల సర్వే పూర్తి చేయాలని ప్రతి గ్రామంలో మురికి కాలువలు పూర్తిస్థాయిలో శుభ్రంగా ఉండాలని పేర్కొన్నారు.అలాగే బావుల్లో వాటర్ ట్యాంకుల్లో ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రతి గ్రామపంచాయతీ 100% ఇంటి పన్నులు నల్ల పనులు వసూలు చేయాలని అన్నారు. ప్రతి కార్యదర్శి తమ విధులను సక్రమంగా నిర్వహించాలని ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల వద్ద ఎవరైనా డబ్బులు తీసుకుంటే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో సాదినేని ప్రియాంక,గంగాల లలిత,ఎంపీ ఓ అల్వాల మారుతి,సీనియర్ అసిస్టెంట్ వంశీ,కార్యదర్శులు అల్లి రామ్మోహన్,అంబటి శంకర్,బచ్చల ప్రసాద్ జంజర్ల అమల,ఆమీనా బాను,ఝాన్సీ,తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణ తరగతులకు శిక్షకుల ఎంపిక



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 30 :** రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించనున్న వివిధ వృత్తి శిక్షణ కోర్సుల శిక్షకుల ఎంపిక కోసం గురువారము స్థానిక సేవా భవన్ నందు ఎస్వోటుజిఎం ఎం.రామ్మోహన్, ఇతర కమిటీ సభ్యులు ఐఈడీ.జీ.ఎం. మురళికృష్ణ, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం ముఖాముఖిలు (ఇంటర్వ్యూలు) నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వోటుజిఎం మాట్లాడుతూ ఈ ముఖాముఖిలలో ఆర్.జి.3 ఏరియా ఉద్యోగుల మహిళా కుటుంబ సభ్యులు,పరిసర ప్రాంతాల మహిళలు 31 మంది హాజరయ్యారని,అందులోనుండి అనుభవం, నైపుణ్యం, అర్హతల ఆధారంగా శిక్షకులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## వరి ఒరిగిన మళ్లలో నీటిని బయటికి తీయాలి

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 30 :** గత రెండు రోజులుగా కురిసిన వర్షాలతో ఒరిగిపోయిన మల్లల్లో నిలువ నీటిని తీసివేయాలి అని వ్యవసాయ అధికారి గిరి



రామకృష్ణ పేర్కొన్నారు. కమాన్ పూర్ మండలంలో గత రెండు రోజులుగా వర్షాలు గాలుల వల్ల నేలకొరిగిన పంట పొలాలను ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పాలు పోసుకునే దశలో ఉన్నట్లయితే వరి చేలల్లో నిలిచిన నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలని సూచించారు. వర్షాలు తగ్గిన తర్వాత గింజ రంగు మారకుండా ఉండటానికి ప్రాపికొనజోల్ రెండు మిల్లీలీటర్లు లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలి అని పేర్కొన్నారు. పంట కోత అయిన వడ్లకు సంబంధించి ఒక క్వింటాల్ ధాన్యానికి ఒక కిలో ఉప్పు కలపడం లేదా ఐదు గ్రాముల ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల గింజ నల్లగా మారకుండా మొలకెత్తకుండా ఉంటుందని వ్యవసాయ అధికారి రైతులకు సూచించారు.

# బహరేన్‌లో చనిపోయిన ఐదేళ్లకు డెత్ సర్టిఫికెట్ జారీ

**-శ్రీపాద నరేష్ మృతిని ధ్రువీకరించిన ఎంబసీ**
**-చనిపోయి చాలా కాలం అయినందున శవాన్ని ఇండియాకు తరలించడం సాధ్యం కాదు**
**-అంత్యక్రియలు బహరేన్ లోనే నిర్వహించాలని సూచించిన ఎంబసీ**



**చురకలు విలేఖరి,జగిత్యాల, అక్టోబర్, 30 :** గల్ఫ్ దేశమైన బహరేన్ లో చనిపోయిన ఒక తెలంగాణ వాసికి ఐదేళ్ల నాలుగు నెలల తర్వాత మరణ ధ్రువీకరణ పత్రం (డెత్ సర్టిఫికెట్) జారీ చేసిన అరుదైన సంఘటన జరిగింది. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణం రాంనగర్ కు చెందిన శ్రీపాద నరేష్ 2020మే 28న బహరేన్‌లో సల్మానియా హాస్పిటల్‌లో మధ్యాహ్నం 3 గం.లకు మృతి చెందాడు. బహరేన్ లోని ఇండియన్ ఎంబసీ 2025 అక్టోబర్ 1న డెత్ సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ విషయాన్ని బహరేన్ లోని ఇండియన్ ఎంబసీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అక్టోబర్ 30న అధికారికంగా ఇమెయిల్ ద్వారా తెలియజేసింది."సెప్టిక్ షాక్‌తో పాటు మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్, లివర్ ఫెయిల్యూర్, కమ్యూనిటీ అక్వైర్డ్ న్యుమోనియా"కారణంగా మృతి చెందిన శ్రీపాద నరేష్, మృతదేహాన్ని సల్మానియా హాస్పిటల్ మార్చ్యూ (శవాగారం)లో భద్రపరిచినట్లు తెలిపారు."చనిపోయి చాలా కాలం అయినందున, మృతదేహం రవాణా చేయదగిన స్థితిలో లేదు. కాబట్టి, ఆయన కుటుంబ సభ్యులు బహరేన్ లోనే అంత్యక్రియలు / సమాధి నిర్వహణకు తమ సమ్మతిని తెలియజేయవలసిందిగా కోరనైనది" అని ఎంబసీ తెలియజేసింది.బహరేన్ లోని ఇండియన్ ఎంబసీ అధికారులను ఉటంకిస్తూ ఇటీవల ఒక పత్రికలో వార్త రావడంతో... శ్రీపాద నరేష్ ఐదేళ్ల క్రితం బహరేన్ లో మృతి చెందిన విషయం వెలుగులోకి వచ్చింది. తెలంగాణ ప్రభుత్వ నియమిత అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సామాజిక సేవకులు బొక్కెనపల్లి నాగరాజు సహకారంతో, మృతుడి సోదరుడు ధర్మపురి ఆనంద్ సహాయం కోసం ఈనెల 21న హైదరాబాద్ లో 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' ని ఆశ్రయించారు. నరేష్ మృతదేహాన్ని భారత్‌కు తరలించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. నరేష్ భార్య శ్రీపాద లత (మునికోట నాగమణి), పిల్లలు లేక ఒంటరిగా తల్లిదండ్రుల ఊరు కలికోట, కథలాపూర్ మండలంలో కడు పేదరికంలో నివసిస్తున్నారు. ఏనాటికైనా తన భర్త వస్తాడని 18 ఏళ్లుగా ఆమె ఎదిరిచూస్తోంది, చివరికి ఇప్పుడు శవమై రాబోతున్నాడు. నరేష్ కు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, దత్తత తల్లిదండ్రులూ కూడా చనిపోయారు. మృతుని సోదరుడు ధర్మపురి ఆనంద్, చిన్నమ్మ తిప్పర్తి పద్మ, సామాజిక సేవకులు మాడిశెట్టి రాకేష్, మొరపు తేజ లు ఈ నెల 28న హైదరాబాద్ లోని సీఎం ప్రజావాణి ఇంచార్జి డా. జి. చిన్నారెడ్డి ని కలిసి మృతుడు శ్రీపాద నరేష్ మృత దేశం తరలింపు విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. ఆ తర్వాత సచివాలయంలో ఎన్నారై విభాగం జాయింట్ సెక్రటరీ, ఐఏఎస్ అధికారి సిహెచ్ శివ లింగయ్యను, సెక్షన్ ఆఫీసర్ కంచర్ల శ్రీనివాస రెడ్డి ని కలిసి ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇదిలా ఉండగా బహరేన్ లోని సామాజిక సేవకులు కోటగిరి నవీన్, డి.వి. శివ కుమార్, నోముల మురళి లు ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేస్తున్నారు. ఇదిలా ఉండగా బహరేన్ లో నిర్వహించనున్న శ్రీపాద నరేష్ అంత్యక్రియలకు అతని సోదరుడు ధర్మపురి ఆనంద్ హాజరు కావడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ప్రవాసీ సంఘాలు సహాయం చేయాలని కోరుతున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 30 :** లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను గురువారం రామగిరి మండలం కల్వచర్లలో చేశారు.ఎన్నారైలు అడ్డూరి శేషి కుమార్, గంజి సాయి కుమార్ స్పందనతో నిరుపేద కుటుంబానికి సహాయం ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల భాగంగా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఎన్నారైలు అడ్డూరి శేషి కుమార్, గంజి సాయి కుమార్ లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గమనించి, ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ మొల్మురి శ్రీనివాస్ గారిని సంప్రదించి సహాయం చేయడానికి ముందుకు వచ్చారు.వారి సహకారంతో రాంనగర్‌లో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి ం ఇటీవల ఇంటి పెద్ద రాజమౌళి మరియు అతని కుమారుడు నవీన్ మరణించడంతో ముగ్గురు ఆడపిల్లలతో జీవనం సాగిస్తున్న ఆ మహిళా కుటుంబానికి నిత్యావసర సరుకులు మరియు పిల్లలకు బట్టలు అందజేయడం జరిగింది.అనంతరం, క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సమాజ సేవలో ముందుంటుంది. అవసరంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం మా క్లబ్ యొక్క ప్రధాన బాధ్యత. ఎన్నారైలు అడ్డూరి శేషి కుమార్ , గంజి సాయి కుమార్ స్పందించి సహకరించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.వారి వంటి సేవా భావం కలిగిన వ్యక్తుల ప్రోత్సాహం మాకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్,డైరెక్టర్ దొడ్ల శ్రీనివాస్, కొంక రాజు, దొంతుల సురేష్, అసం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# డిపీవోను సన్మానించిన జగిత్యాల టీఎన్జీవోలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 :** జిల్లా పంచాయతీ అధికారి గా నూతనంగా నియమితులైన వై. రేవంత్ ను గురువారం వారి కార్యాలయంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖలో ఉన్న ఉద్యోగులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకవస్తామన్నారు. నూతన జిల్లా పంచాయతీ అధికారి వై. రేవంత్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగుల సమస్యలు ఏమున్నా తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా నాయకులు సాహెద్ బాబు, రవీందర్, రాజేందర్, రాజేశం, సుగుణాకర్, శైలజు,శ్రావణి, విజయలక్ష్మి, దివ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, అక్టోబర్ 30 :** మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకొని నష్టపరిహారం అందేలా చూడాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు.గురువారం మండలంలోని వెల్లుల్ల గ్రామ పరిధిలో వర్షాల కారణంగా దెబ్బతిన పంటలను నేరుగా పంటపోలాలకు వెళ్లి ఎమ్మెల్యే సంజయ్ పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుకు చేతికి వచ్చే పంట నేలపలై తీవ్ర నష్టం వాటిలిందాని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతులను ఆదుకోవాలని సంబంధిత అధికారులు వెంటనే నష్టపోయిన పంటకు నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి అందించాలని అన్నారు.వారి వెంట మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, నాయకులు, రైతులు ఉన్నారు.

# ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 :** జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంపులోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని గురువారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ సందర్శించారు. ఈ వసతిగృహానికి చెందిన ఎనిమిద తరగతి విద్యార్థి హిమేష్ చంద్ర ఇటీవలే పిడుగు పడి గాయాల పాలవ్వగా, ఎమ్మెల్యే డా. సంబయ్ కుమార్ విద్యార్థులతో మాట్లాడి వసతిగృహంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ గాయపడిన హిమేష్ చంద్రకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని, మంత్రి జూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో రూ.5లక్షల ఎల్వోసి మంజూరు చేయించామన్నారు. ఏ-మేష్ చంద్ర ఆరోగ్యం బాగుందని, వసతిగృహంలోని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని విద్యార్థులకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి గుడి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకుని విరాళం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఆక్టోబర్ 30 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి కొత్త హంగులతో నల్ల రాయితో నిర్మాణం చేపట్టారు.ఈ సందర్భంగా గౌడ సంఘం పట్టణ అద్యక్షులు గంట దేవాగౌడ్,జిల్లా గౌడ సంఘం అద్యక్షులు పందిర్ల లింగాగౌడ్ ఆద్వర్యంలో గౌడ సంఘం ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకుని ఇంటికి వెళ్ళగా వారిని మార్యాదపూర్వకంగా సాదారంగా ఆహ్వానించి శ్రీ రేణుక ఏల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి తన వంతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్ రెడ్డి పుష్పలత దంపతులు 5116=00 రూపాయల విరాళం వారికీ అందజేశారు.

# మాజీ ఎంపిటిసి కుటుంబానికి పరామర్శ



**చురకలు విలేకరి,రాయికల్, అక్టోబర్ 30 :** రాయికల్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ బూర్గుల రాజేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిజెపి జిల్లా,మండల నాయకులు గురువారం పరామర్శించారు.మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఓదార్చారు. వీరి వెంట జిల్లా బిజెపి నాయకులు పడాల తిరుపతి,బిజెపి పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి,మండల అధ్యక్షులు ఆకుల మహేష్,ఎస్టీ మోర్చా నాయకులు బాణవత్ తిరుపతి,ఆర్ఎస్ఎస్ నాయకులు కుర్మ పెద్ద మల్లారెడ్డి,జున్ను సంతోష్,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో వెలిచాల రాజేందర్ రావు ప్యానల్‌నే గెలిపించండి

**-ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 30 :** నవంబర్ ఫస్ట్ న జరిగే అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ఫ్యానల్ కె అర్బన్ బ్యాంక్ సభ్యులు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ కోరారు.గురువారం ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ గత కొన్ని సంవత్సరాలుగా జిల్లా, రాష్ట్ర, జాతీయ సమస్యలపై స్పందిస్తూ వస్తుందన్నారు. రాజకీయంగా కూడా ఇండియా కూటమి,కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతూ వస్తున్నామన్నారు.గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం స్వచ్ఛందంగా పనిచేయడం జరిగిందన్నారు. ఇప్పుడు కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ కరీంనగర్ ఎన్నికల్లో కూడా గత పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున కరీంనగర్ పార్లమెంట్ కు పోటీ చేసిన వెలిచాల రాజేందర్రావు ఏర్పాటు చేసిన నిర్మలభరోసా ఫ్యానల్ ను కాంగ్రెస్ పార్టీ ప్యానల్‌గా భావించి అట్టి ఫ్యానల్‌లో ఉన్న 12 మంది అభ్యర్థులను గెలిపించాలని అర్బన్ బ్యాంక్ మిత్రులైనటువంటి బ్యాంకు సభ్యులకు ప్రజా మిత్ర తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ మీడియా సమావేశంలో సిగిరి శ్రీధర్, బోయినపల్లి చంద్రయ్య, కొంపల్లి రవీందర్, సిరిసిల్ల రాజేందర్, చెలిమెల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ జె ఎఫ్ జోనల్ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు



**చురకలు విలేఖరి,కరీంనగర్, అక్టోబర్, 30 :**

క్రికెట్ విశ్వక్రీడని మరియు ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రత్యేకత కలిగిన క్రీడగా గుర్తింపు పొందినదని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ- టెక్నో పాఠశాలలో పాఠశాలకు చెందినటు వంటి విద్యార్థులు SGF జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా నిర్వహించినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి వార్షిక ప్రణాళికలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వివిధ కార్యక్రమాలలో అద్భుతం ప్రదర్శన కనబరిచిన వారిని వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటు వంటి పోటీలకు ప్రోత్సహించడమే కాకుండా అందులో విజయం సాధించడమే లక్ష్యంగా శిక్షణ ఇప్పిస్తున్నామని వారు చెప్పారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేట్ అకాడమీలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి ఎస్ జె ఎఫ్ జిల్లా స్థాయి క్రికెట్ ఎంపిక పోటీలలో అండర్ 17 విభాగంలో పాఠశాలకు చెందినటువంటి ఏ.అశ్వత్రావు, కె ఋషి రెడ్డి మరియు కే.ఆశ్రిత్ పటేల్ త్వరలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించబోయే జోనల్ సాయి పోటీలకు ప్రాతినిధ్యం ఇవ్వబోతున్నారని హర్షం వ్యక్తం చేస్తూ విజేతలు అందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి జోనల్ స్థాయి పోటీలలోను విశిష్ట ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఓటమి భయంతో

# అజరుద్దీన్‌కు మంత్రి పదవి హామీ

**-మైనారిటీలను మరోసారి మోసగించే ప్రయత్నం ?**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 30 :** రేవంత్ రెడ్డి మరోసారి ముస్లిం సోదరులను మోసం చేస్తున్నారు.రెండు సంవత్సరాలు అయినా మైనారిటీకి కేబినెట్‌లో మంత్రి పదవి ఇవ్వలేదు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మగంటి సునీత గోపీనాథ్ గారి గెలుపు కోసం ఈరోజు వెంగళరావునగర్ డివిజన్ పరిధిలో జవహార్‌నగర్ లో డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారంలో మాజి ఎంపీ శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ గారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం ఉంచారని, ఆ నమ్మకానికి అనుగుణంగా అభ్యర్థి మగంటి సునీత గోపీనాథ్ గారిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.మాజీ ఎంపీ వినోద్ కుమార్ గారు ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సేవలు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తోందని, పార్టీ విజయం ఖాయం అని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్,టౌన్ అధ్యక్షులు చక్రపాణి, కృష్ణారెడ్డి, నాగరాజు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి 2కే రన్‌కు తరలిరండి : ఎస్సై కొట్టే ప్రసాద్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 30 :** కమాన్ పూర్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించే 2కే రన్ కు తరలిరావాలని కమాన్ పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ కోరారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కమాన్ పూర్ మండల కేంద్రంలోని దివంగత మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు విగ్రహం నుండి 2 కే రన్ కార్యక్రమం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 7:00 (ఏడు గంటల) కు నిర్వహించడం జరుగుతుంది .ఈ 2 కే రన్ కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వరకు కొనసాగుతుందని పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనే అవకాశం కలదు. ఈ అవకాశాన్ని యువతి యువకులతో పాటు అన్ని వయసుల వారు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పదోన్నతి బాధ్యతను పెంచుతుంది



**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 :** పదోన్నతి బాధ్యతను పెంచుతుందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా ఆర్మ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న నాగభూషణ్ హెడ్ కానిస్టేబుల్గా పదోన్నతి పొందగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను నాగభూషణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి బాధ్యతను పెంచుతుందని, ప్రజలకు మరింతా చేరువై సేవలందించాలని హెడ్ కానిస్టేబుల్ నాగభూషణకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో 'చిల్డ్రన్ పార్క్', జిమ్ ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం



**-అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరంలో 72 -యూనిట్ల రక్తం సేకరణ**

**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, అక్టోబర్, 30 :** కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం ఈరోజు జమ్మికుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ మరియు స్టేషన్ సిబ్బంది కోసం జిమ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, చిన్నారుల మానసిక ఉల్లాసం,పోలీసు సిబ్బంది శారీరక దృఢత్వం కోసం ఈ సౌకర్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకుని హుజురాబాద్ డివిజన్‌లో ఏసిపి మాధవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సీపీ గౌష్ ఆలం అభినందించారు.ఈ శిబిరంలో సిబ్బంది మరియు ప్రజల సహకారంతో మొత్తం 72 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు సీపీ తెలిపారు. సేకరించిన రక్తాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ సెంటర్‌కు అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు.అనంతరం సీపీ గౌష్ ఆలం పోలీస్ స్టేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితులు, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. రక్తదాన శిబిరం విజయవంతం చేసినందుకు, అలాగే పోలీస్ స్టేషన్ ఆవరణలో చిల్డ్రన్ పార్క్ మరియు జిమ్ ఏర్పాటుకు విశేష కృషి చేసినందుకు ఏసిపి మాధవిని మరియు జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తో పాటు వారి సిబ్బందిని సీపీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

